SHARAT INDUSTRIES LIMITED
CIN - L05005AP1990PLC011276
Regd. Off. : Feed Plant, Hatchery & Farm
Venkanna Palem Village, T.P. Gudur Mandal, Nellore - 524 002, Nellore Dist, A.P.
Processing Plant : Mahalakshmipuram Village, T.P. Gudur Mandal, Nellore - 524 002, Nellore Dist, A.P.
E-mail : accounts@sharatindustries.com, Website : www.sharatindustries.com

Date: 11th February 2023

To,
Corporate Relationship Department,
BSE Limited
Phiroze Jeejheebhoy Towers
Dalal Street,
Mumbai-532370

Scrip Code: 519397

Dear Sir/Madam,

Sub: Newspaper Advertisement of the Un-Audited Financial Results for the Quarter and Nine Months Ended 31st December 2022

Ref: Regulation 47 of SEBI (Listing Obligation and Disclosure Requirements) Regulation, 2015

The Board of Directors at the meeting held on 10th February 2023 has approved the Un-Audited Financial Results for the quarter and Nine months ended 31st December 2022 and the results were published on 11th February 2023 in the following newspapers:

1. Financial Express – English – All India Edition
2. Visalandhra –Telugu – Nellore Edition

We are enclosing the paper cuttings of the same. Request you to take same on records

Thanking You,

Yours Sincerely,

For **SHARAT INDUSTRIES LIMITED**

SABBELLA SHARAT REDDY
Digitally signed by SABBELLA SHARAT REDDY
Date: 2023.02.11 22:03:10 +05'30'

SHARAT REDDY
WHOLE-TIME DIRECTOR
DIN:02929724

Corporate Off. : Flat No. 4, 3rd Floor, Pallavi Apartments,
No. 57/11, Old No. 29/TF4, 1st Main Road,
HDFC Bank Compound, R.A.Puram, CHENNAI - 600 028.
Contact No. : 044-24347867 / 24357868,
E-mail : chennai@sharatindustries.com

Nellore Off. : 16-6-143, Opp. Manasa Apartment,
Srinivasa Agraharam, Nellore - 524 001.
Tel. No. : 0861 - 2331727
E-mail : hrd@sharatindustries.com

SHARAT INDUSTRIES LIMITED

CIN: L05005AP1990PLC011276

Regd Office: Venkannapalem Village, T.P.Gudur Mandal, Nellore District, AP Pin 524002
Mob : 88976 28787, Email : cs@sharatindustries.com, Website : www.sharatindustries.com

STATEMENT OF UNAUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER ENDED 31st December 2022

All amount in Rupees in Lakhs (Except per share data)

Sl. No	Particulars	Quarter Ended			Nine Months ended		Year Ended
		31-Dec-22	30-Sep-22	31-Dec-21	31-Dec-22	31-Dec-21	31-Mar-22
		Unaudited	Unaudited	Unaudited	Unaudited	Unaudited	Audited
1	Total income from Operations	8,685.02	9,838.79	5,805.68	27,304.79	19,424.22	24,810.02
2	Total Expenses	8,434.88	9,601.85	5,715.47	26,443.58	19,015.24	24,359.51
3	Net Profit before tax for the period (before tax, Exceptional and/or Extraordinary items)	250.15	236.94	90.20	861.22	408.97	450.51
4	Net Profit for the period after tax(after Exceptional and/or Extraordinary items)	180.56	171.02	65.11	621.63	295.20	345.90
5	Total comprehensive income for the period [comprising profit for the period(aftertax) and other comprehensive income] (after tax)	180.56	171.02	65.11	621.63	295.20	342.58
6	Equity share capital	2,391.25	2,391.25	2,201.25	2,391.25	2,201.25	2,391.25
7	Other equity excluding Revaluation Reserve						
8	Earnings per share Face value of Rs. 10 each						
	Basic and Diluted EPS in Rs	0.76	0.72	0.30	2.60	1.34	1.53

Note : a) The above is an extract of the detailed format of Quarter ended financial results filed with the stock Exchanges under regulation 33 of the SEBI (Listing obligations and Disclosure requirements) Regulations, 2015. The full format of the Quarterly financial results are available on the Stock Exchange **website(www.bseindia.com)** and also on the website of the company at **www.sharatindustries.com.**

b) Previous periods' figures have been regrouped wherever appropriate to confirm to current periods' presentation.

For SHARAT INDUSTRIES LIMITED
S.Prasad Reddy
Managing Director
(DIN : 00069094)

Place : Nellore
Date: 10th Feb 2023

SMS LIFESCIENCES INDIA LIMITED

sms LifeSciences

CIN: L74930TG2006PLC050223

Registered office : Plot.No. 19-III, Road No.71, Opp. Bharatiya Vidya Bhavan Public School, Jubilee Hills, Hyderabad-500 096. Phone.No: 040-66288888 Fax: 040-23551401, website: www.smslife.in email cs@smslife.in

EXTRACT OF UNAUDITED CONSOLIDATED FINANCIAL RESULTS FOR THE QUARTER AND NINE MONTHS ENDED DECEMBER 31, 2022

(₹ in Lakhs)

Sl. No.	Particulars	Quarter ended 31.12.2022	9 month ended 31.12.2022	Quarter ended 31.12.2021
1	Total Income from Operations	8,829.32	25,182.89	9,105.91
2	Net Profit/ (Loss) (before tax, Exceptional items)	555.81	1,422.61	439.19
3	Net Profit/ (Loss) before tax (after Exceptional items)	555.81	1,422.61	439.19
4	Net Profit/ (Loss) after Tax (after Exceptional Items)	382.04	926.45	232.91
5	Total Comprehensive Income (comprising profit/Loss after tax) and other comprehensive income)	380.74	922.88	231.82
6	Equity Share Capital (Face value: ₹ 10/- each)	302.33	302.33	302.33
7	Other Equity (excluding Revaluation Reserve)**			
8	Earnings per share (before extraordinary items) - (Not annualized) a) Basic / Diluted (in ₹)	13.18	32.24	7.70

**as on March 31, 2022 was ₹ 14,920.90 lakhs

NOTES :

a) Standalone Results

(₹ in Lakhs)

	PARITCULARS	Quarter ended 31.12.2022	9 month ended 31.12.2022	Quarter ended 31.12.2021
	Total Income from Operations	9,075.73	24,969.03	9,268.75

TRINITY LEAGUE INDIA LIMITED

Regd. Office : A-23, Mandakini Enclave, Alaknanda, New Delhi-110019
CIN : L93000DL1988PLC031953, Email ID for Investors : trinityleague@trinitygroup.ind.in

Statement of Standalone Unaudited Financial Results for the Quarter and Nine Months ended Dec 31, 2022 (INR in Lacs)

Sr. No.	Particulars	Quarter Ended 31.12.2022 Un audited	Quarter Ended 30.09.2022 Un audited	Quarter Ended 31.12.2021 Un audited	Nine Months Ended 31.12.2022 Unaudited	Nine Months Ended 31.12.2021 Unaudited	Year Ended 31.03.2022 Audited
1	Income						
	(a) Revenue from operations	1.73	105.84	79.53	325.08	99.08	178.99
	(b) Other Income	-	-	(3.36)	-	0.12	1.55
	Total Income (a+b)	1.73	105.84	76.17	325.08	99.20	180.54
2	Expenses						
	a) Employee Cost	5.70	4.79	6.01	15.04	14.22	19.84
	b) Finance cost	3.12	2.87	1.76	10.07	5.73	10.18
	c) Deprecation and Amortisation expense	2.42	2.45	1.79	7.30	5.37	9.76
	d) Other Expenses	22.00	63.12	91.95	273.07	125.26	132.23
	Total Expenses	33.24	73.23	101.51	305.48	150.58	172.01
3	Profit / (Loss) before exceptional Items & tax (1-2)	(31.51)	32.61	(25.34)	19.60	(51.38)	8.53
4	Exceptional Items	-	-	-	-	-	-
5	Profit / (Loss) Before Tax (3-4)	(31.51)	32.61	(25.34)	19.60	(51.38)	8.53
6	Tax Expense :						
	Current Tax	(8.02)	8.68		5.64	-	0.34
	Deffered Tax	0.20	(0.19)		(0.16)	-	(0.39)
	Total Tax Expense	(7.82)	8.49	-	5.48	-	(0.05)
7	Net Profit / (Loss) for the period (5-6)	(23.69)	24.12	(25.34)	14.12	(51.38)	8.58
8	Other Comprehensive Income						
	(i) Items that will not be reclassified to profit or loss (Net of Taxes)	-	-		-	(0.47)	(0.47)
	(ii) Items that will be reclassified to profit or loss (Net of Taxes)	-	-	-	-	-	-
	Other Comprehensive Income for the period	-	-	-	-	(0.47)	(0.47)
9	Total Comprehensive Income for the period (8+9)	(23.69)	24.12	(25.34)	14.12	(51.85)	8.11
10	Paid-up Equity Share Capital (Face Value of Rs.10/- each)	506.69	506.69	506.69	506.69	506.69	506.69
11	Other Equity	-	-	-	-	-	(210.86)
12	Earnings Per Share (of Rs 10/- each) (not annualized):						
	(a) Basic	(0.47)	0.48	(0.50)	0.28	(1.01)	0.17
	(b) Diluted	(0.47)	0.48	(0.50)	0.28	(1.01)	0.17

Statement of Consolidated Unaudited Financial Results for the Quarter and Nine Months ended December 31, 2022 (INR in Lacs)

Sr. No.	Particulars	Quarter Ended 31.12.2022 Un audited	Quarter Ended 30.09.2022 Un audited	Quarter Ended 31.12.2021 Un audited	Nine Months Ended 31.12.2022 Unaudited	Nine Months Ended 31.12.2021 Unaudited	Year Ended 31.03.2022 Audited
1	Income						

भारतीय खाद्य निगम FOOD CORPORATION OF INDIA

G20

16-20, BARAKHAMBA LANE, NEW DELHI-110001
16-20, बाराखम्भा लेन, नई दिल्ली - 110001

Statement of Unaudited Financial Results for the Quarter Ended 31st December, 2022
31 दिसम्बर, 2022 को समाप्त तिमाही हेतु गैर-लेखापरीक्षित वित्तीय परिणामों का विवरण

Figures in Lakhs
आँकड़े लाख में

S.No. क्रमांक	Particulars विवरण	Qtr ended 31.12.2022/ 31.12.2022 को समाप्त तिमाही (Unaudited) (अनअंकेक्षित)	Corresponding Qtr of the previous year 31.12.2021/ पिछले वर्ष की इसी तिमाही 31.12.2021 (Unaudited) (अनअंकेक्षित)	Previous year ended 31.03.2022/ पिछला वर्ष 31.03.2022 को समाप्त हुआ (Audited) (अंकेक्षित)
1	Total income from Operations / संचालन से कुल आय	6,635,559.65	8,699,653.57	23,655,401.27
2	Net Profit/(Loss) for the period (Before Tax, Exceptional and/or Extraordinary Items) / अवधि के लिए शुद्ध लाभ/(हानि) (कर पूर्व, असाधारण और/या असाधारण मद)	-	-	-
3	Net Profit/(Loss) for the period before Tax (after Exceptional and/or Extraordinary Items) / कर से पहले की अवधि के लिए शुद्ध लाभ/(हानि) (असाधारण और/या असाधारण मदों के बाद)	-	-	-
4	Net Profit/(Loss) for the period after Tax (after Exceptional and/or Extraordinary Items) / कर के बाद की अवधि के लिए शुद्ध लाभ/(हानि) (असाधारण और/या असाधारण मदों के बाद)	-	-	-
5	Total comprehensive Income for the period [Comprising Profit/(Loss) for the period (after tax) and other comprehensive Income after Tax] / अवधि के लिए कुल व्यापक आय [इस अवधि के लिए लाभ/(हानि) (कर के बाद) और कर के बाद अन्य व्यापक आय शामिल है]	-	-	-
6	Paid up equity Share Capital / चुकता इक्विटी शेयर पूँजी	805,657.64	803,657.64	804,157.64
7	Reserves (Excluding Revaluation Reserves) / रिजर्व (पुनर्मूल्यांकन रिजर्व को छोड़कर)	-2,092.45	-2,092.45	-2,092.45
8	Securities Premium Account / प्रतिभूति प्रीमियम खाता	-	-	-
9	Net Worth / निवल मूल्य	803,565.19	801,565.19	802,065.19
10	Paid up Debt Capital/ Outstanding Debt/	[illegible]	[illegible]	[illegible]

ఉపాధ్యాయుల సమస్యలను తెలుసుకుంటూ సాగుతున్న ఎమ్మెల్సీ అభ్యర్థి

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: కందుకూరు,ఒంగోలు,అద్దంకి ప్రాంతాల్లో పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో ఉపాధ్యాయ సంఘాలతో కలిసి తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. అధ్యాపకులు వారి సమస్యలను చంద్రశేఖర్ రెడ్డి కి వివరించారు. ఆయా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తానని చంద్రశేఖర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డిని అభినందించి సంపూర్ణ మద్దతు తెలిపారు. చంద్రశేఖర్రెడ్డిమాట్లాడుతూ. ఉపాధ్యాయులకు అండగా ఉండి వారి సమస్యలను పరిష్కరిస్తానని చెప్పారు. తాను ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న నాటి నుంచి ఉపాధ్యాయుల సమస్యలను తెలుసుకుంటూ వారి సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా అడుగులు వేస్తున్నానని చెప్పారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులకు 12 నెలలు వేతనాలు మంజూరుకు సంబంధించి ఒకే రోజు జీ ఓ ప్రొసీడింగ్స్ ఇప్పించడం లో తన కృషి ఉందన్నారు. రాబోయే రోజుల్లో ఉపాధ్యాయుల సమస్యలపరిష్కారమేలక్ష్యంగాపనిచేస్తానన్నారు.

రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్, పిఎంపి అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: వసు జ్యోతి చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయం జ్యోతి నగర్ ఒకటి వీధి శుక్రవారం రోజు హైదరాబాదు గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన ఐదవ జాతీయ మాస్టర్స్ క్రీడలు 2023. క్రీడలలో జే వసుంధర 100 మీటర్లు, 200 మీటర్లు, పరుగు పందెం మరియు మూడు కిలోమీటర్ల నడక నాలుగు ఇంటూ నాలుగు వందల మీటర్ల రిలే పోటీలలో కాంస్యపతకము సాధించిన సందర్భాన్ని పురస్కరించుకుని సన్మానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి నారాయణ డెంటల్ కాలేజ్ హెచ్ఓడి నటరాజన్ కన్నన్ మాట్లాడుతూ ఆటల పోటీలో పాల్గొనడం వల్ల ఆరోగ్యంతో పాటు మానసిక ఒత్తిడిని నివారించవచ్చని అన్నారు. 75 సంవత్సరాల క్రీడాకారిణి వసుంధర వివిధ పోటీల్లో పాల్గొని గెలుపొందడం స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ వయసులో కూడా వసుంధర ఎన్నో క్రీడల్లో పాల్గొని పతకాలు సాధించడం నేటి తరానికి ఆదర్శమని ఆయన కొనియాడారు. యువత మహిళలు ఆమెను స్ఫూర్తిగా తీసుకొని వివిధ క్రీడల్లో పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి అనుమల జయప్రకాష్ , రూడ్స్ అధ్యక్షులు షేక్ రహుల్ ,పీఎంపి అధ్యక్షులు వేణుగోపాల్ పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం :ఒకరు మృతి



విశాలాంధ్ర- మనుబోలు: మనుబోలు మండలం జాతీయ రహదారిపై గురువారం అర్ధరాత్రి కాగితాలపూరు రోడ్డు సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మొన్న బద్దెవోలు క్రాస్ రోడ్ లో లారీ ప్రమాదం చోటుచేసుకుని రోజంతా ట్రాఫిక్ జామ్ అయిన విషయం అందరికీ తెలిసిందే. నిన్న కట్టెలట్టలతో వస్తున్న లారీ బోల్తా పడింది. నేడు ఒల్వా బస్సు ఆటోను ఢీకొని ఇద్దరు మృత్యువాత పడ్డారు. ఇలా మనుబోలు జాతీయ రహదారిపై ప్రతిరోజూ ఏదో ఒక ప్రమాదం చోటుచేసు కుంటూనే ఉందని స్థానికులు విమర్శలు గుప్పిస్తున్నారు. వివరాల్లోకి వెళితే చిల్లకూరు మండలం రెట్టపల్లి కు చెందిన ఈశ్వరయ్య శీనయ్య ఆటోలో నెల్లూరు కు దయాలిసిస్ కొరకు వెళ్లి తిరిగి వస్తుండగా మార్గమధ్యమైన కాగితాలపూరు రోడ్డు సమీపంలో నెల్లూరు వైపు నుండి బెంగళూరుకు వెళ్తున్న వోల్వా బస్సు ఢీకొంది ఈ ప్రమాదంలో అక్కడికక్కడే ఇద్దరు మృత్యువాత పడ్డారు. సంఘటన స్థలంలో బంధువుల రోదనలు అందర్నీ కంట తడి పెట్టించాయి. అర్ధరాత్రి ప్రమాదం చోటు చేసుకోవడంతో చుట్టుపక్క ప్రాంత ప్రజలు భయాందోళనకు గురయ్యారు. మనుబోలు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గూడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు మనుబోలు హైవేపై రోజురోజుకు ప్రమాదాలు పెరుగుతున్నాయని స్థానికులు విమర్శలు గుప్పిస్తున్నారు. ఎప్పుడూ లేని విధంగా బద్దెవోలు క్రాస్ రోడ్ సమీపంలో ప్రధాన రహదారిపై ప్రమాదాలు చోటుచేసుకుని ప్రజలు మృత్యువాత పడుతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలోలాగా ప్రధాన రహదారిలో బారికేడ్లు ఏర్పాటు చేసి ప్రమాదాల నియంత్రణకు అధికారులు కృషి చేయాలని పలువురు కోరుతున్నారు. ప్రమాదాలు జరిగిన ప్రదేశాలు తీయడం కన్నా ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవడం ఎంతైనా అవసరం ఉందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇకనైనా మనుబోలు పోలీసులు రోడ్డు విస్తరణ పనులు చేస్తున్న ఎస్ఆర్సి కంపెనీ ప్రతినిధులు నిర్లక్ష్యం వీడనాడి ప్రజల ప్రాణాల రక్షణకు కృషిచేయాలని పలువురు కోరుతున్నారు.

అదానికి కొమ్ముకొస్తున్న బిజెపి ప్రభుత్వం: నందిపోగుల రమణయ్య

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: దేశ సంపదను ఆదానికి కట్టబెడుతున్న బిజెపి ప్రభుత్వ వైఖరి విడనాడాలని ఎల్లాయపాలెం యూనియన్ బ్యాంక్ ఎదుట వద్ద నిరసన తెలిపిన సిపిఐ నాయకులు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపోగుల రమణయ్య మాట్లాడుతూ ఆదాని ఆస్తుల జాతికి అంకితం చేసి ప్రజలకు పంచాలి అని డిమాండ్ చేశారు. బిజెపి పుణ్యమా అంటూ ఇప్పటికే చాలామంది మన దేశ సంపద దోచుకొని దేశం విడిచి ఇతర దేశాల్లో విలాసవంతమైన జీవితాన్ని గడుపుతున్నారు డబ్బు మనది సుఖం వాళ్లది ఇదే తరహాలో ఇప్పుడు మోదీ సర్కార్ రక్షణ రంగం నుండి దేశంలో మొత్తం కాంట్రాక్ట్ పనులు ఆదానికి అప్పగిస్తున్నారు బ్యాంకులు, ఎల్ఐసి సంస్థల షేర్లు కొనిపిస్తున్నారు ఇది చాలదు అన్నట్టు విశాఖలో 100 మెగావాట్ల డేటా సెంటర్ ఇప్పటికే 200 మెగావాట్ల డేటా సెంటర్ కు మన రాష్ట్ర ప్రభుత్వం ఆదాని సంస్థకు 139 ఎకరాల భూమిని ఇస్తే ఇంతవరకు పునాదులే పడలేదు అయినా ఇంకో ప్రాజెక్టు ఎంతవరకు సమంజసం అని రమణయ్య అన్నారు. ఆదానిమీద ఇంత ప్రేమ ఎందుకు ఆదాని వ్యాపారాలు నష్టాల్లో ఉండి ఏదో ఒక రోజు ఆదాని బిజెపి సహకారంతో దేశం దాటేయడం ఖాయం, కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ, దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్న మోదీ సర్కార్ ను 2024 ఎన్నికల్లో ఓడించి తగిన బుద్ధి చెప్పాలని రమణయ్య డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి విజయ్ కుమార్, నంది పోగుల రమేష్ బాబు, గుడి శ్రీనివాసులు తలారి గీత తదితరులు పాల్గొన్నారు.

భూహక్కు రీ సర్వే పనులు వేగవంతం చేయండి:కమిషనర్

విశాలాంధ్ర-నెల్లూరు కార్పొరేషన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన శాశ్వత భూ హక్కు- భూ రక్ష పథకం నిర్వహణలో భాగంగా నగర వ్యాప్తంగా రీ సర్వే పనులను వేగవంతం చేయాలని కమిషనర్ హరిత ఆదేశించారు. శాశ్వత భూహక్కు భూ రక్ష పథకం నిర్వహణపై కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్ లో రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ విభాగం, వార్డు సచివాలయ అడ్మిన్, ప్లానింగ్, రెవెన్యూ సెక్రటరీలతో సమీక్షా సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వార్డు సచివాలయ అడ్మిన్, ప్లానింగ్, రెవెన్యూ సెక్రెటరీలు సమన్వయంగా విధులు నిర్వహించి రీ సర్వే పనులను పూర్తి చేయాలని సూచించారు. నగర వ్యాప్తంగా ఉన్న అన్ని అసైన్మెంట్ నెంబర్లను అడ్మిన్ సెక్రటరీలు ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి తమ లాగిన్ ల ద్వారా సిడిఎంఎ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని కమిషనర్ ఆదేశించారు. అవసరమైన సమాచారం అందించడంలో వార్డు ప్లానింగ్ సెక్రెటరీలు, వార్డు రెవెన్యూ సెక్రటరీలు అడ్మిన్ కార్యదర్శులకు సహకరించాలని కమిషనర్ సూచించారు. నిర్దేశించిన గడువులోగా రీ సర్వే పనులను పూర్తి చేసి సమగ్ర నివేదికను ఆన్లైన్ లో పొందుపరచాలని సెక్రటరీలను కమిషనర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

క్రియాశీలక సభ్యత్వం ప్రారంభించిన జనసేన పార్టీ నేత

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి పార్టీ మూడో విడత క్రియాశీలక సభ్యత్వాన్ని ప్రారంభించారు. అనంతరం నియోజకవర్గంలో నిర్విరామంగా, నిరాటంకంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 270వ రోజున 54వ డివిజన్ వెంకటేశ్వరపురం జనార్దన్ రెడ్డి కాలనీ ప్రాంతంలో జరిగింది. ఇక్కడ ప్రతి ఇంటికీ వెళ్ళిన కేతంరెడ్డి ప్రజల సమస్యలను అధ్యయనం చేసి అండగా నిలబడతామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ క్రియాశీలక సభ్యులకు భరోసా ఇచ్చేలా పవన్ కళ్యాణ్ గారు రూపొందించిన విధానమే క్రియాశీలక సభ్యత్వం అని అన్నారు. 500 రూపాయల సభ్యత్వ రుసుము కట్టి క్రియాశీలక కార్యకర్తగా మారిన వారికి 5 లక్షల రూపాయల ప్రమాద బీమా లభిస్తుందని అన్నారు. ఇప్పటికే గడిచిన రెండు విడతల్లో ప్రమాదాల బారిన పడి మరణించిన, గాయపడిన కార్యకర్తలను వారి కుటుంబాలను పార్టీ ఆదుకుందని అన్నారు. నేడు ప్రారంభించిన మూడో విడత సభ్యత్వ కార్యక్రమాన్ని ఈ నెల 28వ తేదీ వరకు జరుపుతామని, నూతనంగా సభ్యత్వం తీసుకునే వారితో పాటు గతంలో తీసుకున్న వారు కూడా తమ సభ్యత్వాన్ని రెన్యువల్ చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దేశ సంపదను దోచుకుంటున్న అదానికి పిఎం,సిఎంలు కొమ్ము కాయడం సిగ్గుచేటు

దామ అంకయ్య సిపిఐ జిల్లా కార్యదర్శి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: దేశ సంపదను ఆదానికి కట్టబెడుతున్న బిజెపి ప్రభుత్వం వైఖరి విడనాడాలని రైల్వే ఫీడర్స్ రోడ్లోని స్టేట్ బ్యాంక్ మెయిన్ బ్రాంచ్ వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లాకార్యదర్శి దామా అంకయ్య మాట్లాడుతూఆదానిఆస్తులు జాతికి అంకితం చేసి ప్రజలకు పంచాలి, బిజెపి పుణ్యమా అంటూ ఇప్పటికే చాలామంది మన దేశ సంపద దోచుకొని దేశం విడిచి ఇతరదేశాల్లో విలాసవంతమైన జీవితాన్ని గడుపుతున్నారు డబ్బు మనది సుఖం వాళ్లది ఇదే తరహాలో ఇప్పుడు మోదీ సర్కార్ రక్షణ రంగం నుండి దేశంలో మొత్తం కాంట్రాక్ట్ పనులు ఆదానికి అప్పగిస్తున్నారు బ్యాంకులు, ఎల్ఐసి సంస్థల షేర్లు కొనిపిస్తున్నారు ఇది చాలదు అన్నట్టు విశాఖలో 100 మెగావాట్ల డేటా సెంటర్ ఇప్పటికే 200 మెగావాట్ల డేటా సెంటర్ కు మన రాష్ట్ర ప్రభుత్వం ఆదాని సంస్థకు 139 ఎకరాల భూమిని ఇస్తే ఇంతవరకు పునాదులే పడలేదు అయినా ఇంకో ప్రాజెక్టు అప్పగింత ఆదానిమీద ఇంత ప్రేమ ఎందుకుఅని దామా అంకయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆదాని వ్యాపారాలు నష్టాల్లో ఉండి ఏదో ఒక రోజు బిజెపి ప్రభుత్వసహకారంతో దేశం దాటేయడం ఖాయం, కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ, దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్న మోదీ సర్కార్ ను 2024 ఎన్నికల్లో ఓడించి తగిన బుద్ది చెప్పాలని అన్నారు. లక్షల కోట్ల రూపాయల కుంభకోణంలో ఇరుక్కున్న ఆదానికి భూమిని కేటాయించటం రాష్ట్ర ప్రభుత్వం తీసుకొని నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని అంకయ్య డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిలు ఆదానికి కొమ్ముకాస్తు దేశాన్ని తాకట్టు పెడుతున్నారని అంకయ్య ఆరోపించారు కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు మాజీ జిల్లా కార్యదర్శి వి రామరాజు జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ సిరాజ్, శానవాజ్,ఇన్సాఫ్జిల్లాఅధ్యక్షులుజకీర్ అహ్మద్,గోపాల్, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ మున్నాగిరిజన సమాఖ్య నాయకులు శేఖర్,సర్దార్,జలీల్,హాజీ అలీ, బాదుల్లా,సాబ్ భాష,లతీఫ్అహ్మద్, ఫహీమ్, వాసిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రంగనాథస్వామి గుంజ ప్రతిష్ట

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి వారి ఆలయంలో రెండవ తేదీ నుండి 13వ తేదీ వరకు జరుగనున్న శ్రీ స్వామి వారి బ్రహ్మోత్సవములకు సంబంధించి గుంజ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఆలయంలో గుంజను పసుపు, కుంకుమ, పూలతో అలంకరించి శాస్త్రోక్తంగా పూజలు చేసి గుంజ నాటారు. ఈ కార్యక్రమానికి కార్యనిర్వహణాధికారి డబ్బుగుంట వెంకటేశ్వర్లు, దేవస్థాన చైర్మెన్ ఇలపాక శివకుమార్ ఆచారి, ధర్మకర్తల మండలి సభ్యులు గుత్తి రమాదేవి మిరియాల శివకామి టి.వి.నరసింహాచార్యులు దేవస్థాన అర్చకులు, సిబ్బంది ఈ కార్యక్రమం నందు పాల్గొన్నారు.

అదానీ ఆస్తులను స్వాధీనం చేసుకోవాలి

విశాలాంధ్ర-ముత్తుకూరు: దేశవ్యాప్తంగా అదాని అక్రమ వ్యాపారవేత్త తక్షణమే ప్రభుత్వం స్వాధీనం చేసుకొని అతను చేసిన మోసాలపై అరెస్ట్ చేసి విచారణ జరపాలని సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ మనోహర్ బాబుకు శుక్రవారం వినతి పత్రంఇచ్చారు. ఈ సందర్భంగా పార్టీ సర్వేపల్లి నియోజకవర్గ కార్యదర్శి కుమారి నందయ్య, మండల కార్యదర్శి తుంగ ఏడుకొండలు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం గత తొమ్మిదేళ్లుగా ప్రజల ఆస్తులను కారు చౌకగా మోదీ అనుచరుడైన అదానికి అప్పనంగా అందిస్తోందన్నారు. నేడు ప్రభుత్వ రంగ సంస్థలైన బ్యాంకులు, ఇన్సూరెన్స్ కంపెనీల నుండి భారీగా రుణాలు పొందిన అదాని వ్యాపారాలు అంతా మోసమని అమెరికాకు చెందిన సంస్థ తన సర్వేలో వెల్లడించింది అన్నారు. దీంతో ఆదాని సంస్థలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, తక్షణం తన ఆస్తులు అన్నింటిని స్వాధీనం చేసుకుని న్యాయ విచారణ జరిపి ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. తొలుత కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముత్తుకూరు శాఖ కార్యదర్శి, పంటపాలెం శాఖ కార్యదర్శి తీన్నెలపూడి రాఘవయ్య, దుంపల వెంకటరమణయ్య, ఏఐటియుసి మండల కార్యదర్శి బూదూరు కృష్ణమోహన్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కాకి వెంకట శేషయ్య, తదితరులు పాల్గొన్నారు

బాలకృష్ణారెడ్డి నగర్ లో అభివృద్ధి జాడేది?

- గత టీడీపీ ప్రభుత్వం లోనే అభివృద్ధి జరిగింది - నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి మాలేపాటి

విశాలాంధ్ర - కావలి : పట్టణ 16వ వార్డులో తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని 21వ రోజు నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి తిరిగి జగన్ చేతగాని పరిపాలనను వివరించడంతోపాటు స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సుబ్బానాయుడు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత కావలిలో రెండుసార్లుగా శాసనసభ్యులుగా ఎన్నికైన రామి రెడ్డి ప్రతాప్ రెడ్డి ఏదైనా ఒక్క అభివృద్ధి పని చేశారా అని ప్రశ్నించారు? ఈ బాలకృష్ణారెడ్డి నగర్ లో ఏ అభివృద్ధి పని జరిగినా తెలుగుదేశం పార్టీ హయాంలోనే జరిగిందని, అభివృద్ధి అనే పదానికి అర్థం తెలియని విధంగా బాలకృష్ణారెడ్డి నగర్ ప్రజలు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారం అడ్డుపెట్టుకొని తమ పార్టీ వారిని ఇబ్బందులు పెడితే సహించేది లేదని హెచ్చరించారు. ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం పేద ప్రజలను దోచుకు తినడమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. ఇక్కడి శాసనసభ్యులు ప్రజలను పట్టించుకునే దాఖలాలే లేవని మండిపడ్డారు. దళితులపై జరుగుతున్న అన్యాయాలను అర్థమయ్యేలా వివరించారు. తెలుగుదేశం ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ ఫలాలను ప్రజలకు వివరించారు. తిరిగి ఒక్క ఛాన్స్ అని అడిగి అర్హత కోల్పోయించిన, అధికారంలోకి వచ్చేందుకు జగన్మోహన్ రెడ్డి చెప్పే మోసపూరిత మాటలు నమ్మవద్దని ప్రజలకు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో వైసీపీ ఇంటికి పోవడం ఖాయమని, ఎన్నికలు ఎప్పుడొచ్చినా ఎదుర్కొనేందుకు తెలుగుదేశం పార్టీ సిద్ధంగా ఉందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కేవలం చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని, ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీకి మద్దతు పలకాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మరియు క్లస్టర్ ఇంచార్జ్ మన్నవ రవిచంద్ర, రాష్ట్ర బీసీ సాధికారక సమితి కార్యవర్గ సభ్యులు కమ్మిలిట్టి రమణయ్య, రాష్ట్ర పార్టీ వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి తటవర్తి వాసు, 31వ వార్డు పార్టీ ఇంచార్జ్ మంచాల ప్రసాద్, వార్డు ఉపాధ్యక్షులు బాబ్జి, పార్టీ ముఖ్య నాయకులు నేలపాటి మాల్యాద్రి, పటాన్ అమీర్ ఖాన్, హనుమంతరావు, వెంకటేశ్వర్లు, కందవరపు రమణయ్య, నలమోతు శ్రీనివాసులు, పాముల కొండయ్య, జంగాలపల్లి తిరుపతి, పొట్లూరు తిరుపతి, ఈగ సూరయ్య, ఏలూరు కనకయ్య, కొమరగిరి చెంచురామయ్య తదితరులు పాల్గొన్నారు.

మతిస్థిమితం లేని వ్యక్తి మృతి



విశాలాంధ్ర-అనుముసముద్రంపేట: ఏఎస్ పేట బీరా పేరు వాగు సమీపంలోని మియా జాన్ కర్ర వద్ద నీటి గుంటలో పడి గుర్తు తెలియని, మతిస్థిమితం లేని వ్యక్తి మృతి చెందాడు. అటువైపుగా వెళుతున్న వ్యక్తులు మృతదేహాన్ని గుర్తించి స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడు కరీంనగర్ వాసి అయి ఉండవచ్చని స్థానికుల సమాచారం మేరకు తెలుస్తోంది. మృతుడు మతిస్థిమితం లేని వ్యక్తిగా అనుమానిస్తున్నారు. మృతుడికి మూర్ఛ వ్యాధి ఉన్నట్లు స్థానికులు తెలుపుతున్నారు. మృతుని బంధువులు అతనిని ఏఎస్పేటలో వదిలి వెళ్లారు. అతని గురించి పట్టించుకోకపోవుటతో ఏఎస్ పేటలో మృతుడు తిరుగుతున్నాడు. గత కొంతకాలంగా ఎ ఏస్ పేటలో ఉన్నాడని స్థానికులు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం వైద్యశాలకు తరలించనున్నారు. మృతుడు 50 సంవత్సరాల పైగా వయసు కలిగి ఉండి ఒంటిపై చొక్కా సైతం లేదని తెలిపారు. ఆమేరకు కేసు నమోదు చేయనున్నట్లు తెలిపారు.

వాలీ బాల్ క్రీడా విజేతలకు ఆవుల వాసు వితరణ

విశాలాంధ్ర- కోవూరు: ఊటుకూరు పెద్దపాలెం గ్రామంలో నిర్వహించిన వాలీ బాల్ విగ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో మత్స్య కారుల టోర్నమెంట్ రెండు రోజులు పాటు జిల్లా స్థాయిలో జరిగింది, కొండూరు బాలు జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేసిన టోర్నమెంట్ గ్రామస్తులు పెద్దలు సహకారం తో జరిగింది, ఈ నేపథ్యంలో, మత్స్యకార నేత, కోవూరు నియోజకవర్గం యువజన కమిటీ సభ్యులు ఆవుల వాసు ముఖ్య అతి తిగా పాల్గొన్నారు, వాసు దాత్రుత్వములో మొదటి గాగెలుపు విజేత లకు 30వేల రూపాయలు ను నగదును అందించి తన సేవా దృక్పథం ను చాటుకొన్నారు, అదేవిదంగా, రెండవ బహుమతి సాధించిన వారికి శ్రీహరి కోట తిరుపతి, శ్రీహరి కోట గోపి, వావిల సురేష్,అంగింగారి నరసింహం, శ్రీను, భక్తని రామచంద్రయ్య బూరి విరాళం తో 20వేల రూపాయలు నగదును ఇవ్వడం జరిగింది,మూడవ విజేత లకు అగ్ని యూత్ ద్వారా 10వేల రూపాయలు, నాల్గవ బహు మతివిజేత లకు,7000వేల రూపాయలు ను బుచ్చింగారి చిన్న అంద చేసారు, ఈ సందర్భంగా వాసు మాట్లాడుతూ, మత్స్య కారుల్లో క్రీడలపట్ల ఆసక్తి చూపాలని, అన్ని రంగములు తో పాటు, క్రీడా రంగములో ఎదగాలని ఆకాంక్షిస్తూ, సహకరించిన గ్రామ కాపులకు, పెద్దలకు, యువత లకు అభినందనలు తెలిపారు

ఈకేవైసి చెసుకోన్న రైతు మాత్రమే ప్రభుత్వ ధాన్యం కోనుగోలు ద్వారా

ధాన్యం అమ్ముకునే సౌలభ్యం

విశాలాంధ్ర:రాపూరు: ఈకేవైసి చెసుకోన్న రైతు మాత్రమే ప్రభుత్వం ద్వారా ధాన్యం అమ్ముకునే సౌలభ్యం అని రాపూరు మండల వ్యవసాయ అధికారి సోమ సుందరం తెలియజెసారు. సోమ సుందరం మాట్లాడుతూ రబీ సీజన్ లో వరి సాగుచేయు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ద్వా రా ధాన్యం కొనుగోలు కేంద్రాల ను అందుబాటులోకి తీసుకొ స్తోందని,రైతు పండించిన ధా న్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్ర యించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో పౌర సరఫరాల శాఖ జటీ రవి, రెవెన్యు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గోన్నారని సిద్ధవరం గ్రామంలో ధాన్యం సేకరణలో అవినీతికి తావు లేకుం డా ప్రభుత్వం కొత్త నిబంధనలు అమలు చేస్తుందని మరియు రై తులు ధాన్యానికి ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా మద్ద తు ధర కల్పిస్తున్నాట్లు ఆయన తెలిపారు. రబీ రోజుల లో సాగు చేసిన వరికి ప్రతి రైతు ఈకేవైసీ చేయించుకోవాలని. ఈకేవైసీ చేసిన వారు మాత్రమే ప్రభుత్వ దాన్యం కొనుగోలు కేంద్రం ద్వా రా దాన్యం అమ్ముకునే సౌల భ్యం ఉందని ఈ విష యాన్ని రైతులు గ్రహించి తప్పకుండా ఈకేవైసీ చేయించుకోవాలని వ్యవసాయ అధికారి సోమ సుందరం తెలియజెసారు.

కార్యకర్తలకు కొండంత ధైర్యం జనసేన పార్టీ

పవనన్న ప్రజాబాటలో జనసేన పార్టీ నేత కేతంరెడ్డి

విశాలాంధ్ర -నెల్లూరు బ్యూరో: నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరా మంగా, నిరాటంకంగా జరుగు తున్న పవ నన్న ప్రజాబాట కార్యక్రమం 269వ రోజున 54వ డివిజన్ వెంకటేశ్వరపురం జనార్ధన్ రెడ్డి కాలనీ ప్రాంతంలో జరగింది. ఇక్కడ ప్రతి ఇంటికీ వెళ్ళిన కేతంరెడ్డి ప్రజల సమస్యలను అధ్యయనం చేసి అండగా నిలబడతామనిభరోసాకల్పించారు. ఈసందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 10 నుండి 28 వరకు జరగనున్న జనసేన పార్టీ మూడో విడత సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని అన్నారు. జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం కార్యకర్తలందరికీ ఒక వరం లాంటిదని అన్నారు. ప్రమాదవశాత్తు ఎవరైనా మరణిస్తే వారి కుటుంబానికి 5 లక్షల రూపాయల సాయం, గాయపడిన వారికి 50 వేల రూపాయల సాయం ఈ సభ్యత్వం ద్వారా అందుతుందని అన్నారు. ఇప్పటికే రెండు విడతల్లో సభ్యత్వం తీసుకున్న వారికి ప్రమాదం సంభవించినప్పుడు పార్టీ అండగా నిలబడిన విషయాన్ని గుర్తు చేశారు. పవన్ కళ్యాణ్ కార్యకర్తల సంక్షేమం కోసం పాటు పడేవారని, ఎవరికి ఏ కష్టం వచ్చినా ఆదుకోవడంలో ముందుంటారని కేతంరెడ్డి వినోద్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇది ప్రజాసంక్షేమ ప్రభుత్వం:నూకతోటి

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: రాష్ట్రప్రజల సంక్షేమాన్ని ఆకాంక్షించి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని అందుకే ఇది ప్రజాసంక్షేమ ప్రభుత్వమని పోకూరు వైసీపీ నాయకులు నూకతోటి వీరనారాయణ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం విశాలాంధ్ర విలేకరితో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రాజకీయపార్టీలకు, కులమతాలకు అతీతంగా అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమపథకాలు అందిస్తూ దేశంలోనే ఆదర్శపాలనను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్నారని అన్నారు ఎన్నికల ముందు చెప్పిన ప్రతి హామీని అమలుచేస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కే దక్కుతుందని అన్నారు మన యంఎల్ఏ మానుగుంట మహీధర్ రెడ్డి నిత్యం గ్రామాలలో పర్యటిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తూ గ్రామాలలో అభివృద్ధిపనులు జరిగేందుకు ఎంతో కృషి చేస్తున్నారని ఆయన అన్నారు.

లోకేష్ పాదయాత్రలో కంచర్ల సుధాకర్

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: చిత్తూరు జిల్లాలో జరుగుతున్న నారా లోకేష్ యువగళం పాదయాత్ర లో శుక్రవారం కందుకూరు తెలుగుదేశం పార్టీ యువనేత కంచర్ల సుధాకర్ పాల్గొన్నారు. యువనేత అడుగులో అడుగై తన మద్దతుని తెలియజేసారు. 400 రోజులు 4000 కిలో మీటర్లు యాత్ర నిర్విఘ్నంగా జరగాలని ఆకాంక్షించారు. యాత్ర విజయం సాధించి తద్వారా రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమే అని ధీమా వ్యక్తం చేసారు.

రోజు గ్రామానికి రాయ్యా.... కాలవలు శుభ్రం చేస్తారు

విశాలాంధ్ర -నెల్లూరు బ్యూరో: రోజు తమ గ్రామానికి రాయ్యా అప్పుడైనా గ్రామంలో కాలవలు శుభ్రం చేస్తారని గ్రామస్తులు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం మండలంలోని పందలపాడు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడపగడపకు తిరుగుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని గ్రామస్తులు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో పారిశుద్ధ్య పనులు సక్రమంగా నిర్వహించడం లేదని వాపోయారు. పారిశుద్ధ్యం లోపించడంతో దోమల బెడద ఎక్కువగా ఉందన్నారు. మురికి నీరు వెళ్లేందుకు సైడ్ కాలవలు నిర్మించాలని ఎమ్మెల్యేను కోరారు. గ్రామాలను సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన వివరించారు ఈ కార్యక్రమంలో సర్పంచులు ఆవుల మాధవరావు, కుమ్మర బ్రహ్మయ్య, మేడిద రామారావు, గొర్రెపాటి వెంకటేశ్వర్లు, వైసిపి నాయకులు కె. వసంతరావు, తొట్టెంపూడి శీను, ఇంటూరి మాధవ, గంగవరపు వెంకట్రావు, కూనం రామకృష్ణారెడ్డి, రామాల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

8వ డివిజన్లో పర్యటించి మల్ల అనిల్

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: నెల్లూరు నగరంలోని 48వ డివిజన్ మునిసిపల్ క్వార్టర్స్, తదితర ప్రాంతాలలో నగర శాసనసభ్యులు డాక్టర్ పి. అనీల్ కుమార్ పర్యటించి గడప గడపకు కార్యక్రమంలో ఏదైతే ప్రజలు స్థానిక సమస్యలను తెలిపారు.వాటి పనులు ఎంతవరకు వచ్చాయో తెలుసుకుంటూ వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అనంతరం అర్బన్ హెల్త్ సెంటర్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఎం.డి.ఖలీల్ అహ్మద్, స్థానిక డివిజన్ ఇంచార్జి షేక్ సిద్దిక్, వై.ఎస్.ఆర్.సి.పి. నాయకులు పాల్గొన్నారు.